ఈనాడు
epaper.eenadu.net

# జేబీఎస్-మేడ్చల్ మార్గంలో భూ సామర్థ్య పరీక్షలు

ఈనాడు, హైదరాబాద్; కంటోన్మెంట్, న్యూస్‌టుడే: మెట్రో రైలు రెండోదశలో చేర్చబోతున్న జేబీఎస్-మేడ్చల్ మెట్రో మార్గంలో జియోటెక్నికల్ సర్వే పనులు మొదలయ్యాయి.



పరీక్షల కోసం బోర్‌వెల్ వేస్తున్న సిబ్బంది

ఇందులో ప్రధానంగా భూసామర్థ్య పరీక్షలు చేపట్టారు. ప్రతి కిలోమీటరుకు రెండుచోట్ల 15 మీటర్ల వరకు బోర్‌వెల్ వేసి మట్టి నమూనాలను సేకరించి విశ్లేషిస్తున్నారు. ట్రాఫిక్ సర్వేలను ఏజెన్సీలు నిర్వహిస్తున్నాయి. సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక(డీపీఆర్) రూపకల్పన కోసం ఇదంతా చేస్తున్నారు.

- జేబీఎస్-సికింద్రాబాద్ క్లబ్‌రోడ్, పికెట్ కేంద్రీయ విద్యాలయం రోడ్, మడ్‌ఫోర్ట్ రోడ్, టివోలి జంక్షన్ రోడ్, డైమండ్ పాయింట్ కూడలి, సెంటర్‌పాయింట్ జంక్షన్, హస్మత్‌పేట కూడలి, బోయిన్‌పల్లి రోడ్, తాడ్‌బండ్ ఎయిర్‌పోర్ట్ ఆఫీస్ జంక్షన్, బోయిన్‌పల్లి చెక్‌పోస్ట్ రోడ్ మీదుగా మేడ్చల్ అలైన్‌మెంట్ వెళ్తుంది. జేబీఎస్ నుంచి సికింద్రాబాద్ క్లబ్, కరీంనగర్ రహదారి మీదుగా శామీర్‌పేట వరకు మరో కారిడార్ వెళ్తుంది. ఈ మార్గాల్లో భూసామర్థ్య పరీక్షలు ఏకకాలంలో వేర్వేరు చోట్ల చేపడతారు.

## త్వరలో మెట్రో కొత్త మార్గాల డీపీఆర్‌లు సిద్ధం

మాదాపూర్: హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షను నెరవేర్చే దిశగా మెట్రో రైల్ విస్తరణ చేపడుతున్నట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. శనివారం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజీబీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రీన్ తెలంగాణ సమ్మిట్-2025లో ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడారు. మేడ్చల్, శామీర్‌పేట్, ఫ్యూచర్ సిటీ మార్గాల్లో రాబోయే మెట్రో కారిడార్లకు సంబంధించి డీపీఆర్ మార్చి నెలాఖరుకల్లా సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు. ఈ అభివృద్ధి ద్వారా హైదరాబాద్ అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన హరిత నగరంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఐజీబీసీ నేషనల్ వైస్‌చైర్మన్ సి.శేఖర్‌రెడ్డి, హైదరాబాద్ చైర్మన్ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

Date : 16/02/2025 EditionName : GREATER HYDERABAD PageNo :